[illegible]



SRI BAGHAVATA NAKSHATRA MALIKA.

BY

E. BASHYAKARA KAVI.

Printed at S. V. N. Press,
TIRUPATI.
1911.

Price 0-0-[illegible]

2. భూతలమునఁ, దనదనరఁగ।
పురవరము, మధురయనఁగ।
వీతదయుం, డుండ్రమహా।
వీపుడకం, సుడునందుఁగ ॥ శ్రీ

3. వసుదేవా, త్మసుతుఁడు।
వాసిగద, జ్జంపుసని।
కసిగొనివా, రలనుంచెఁగ।
కారాగే, హమునందుఁగ ॥

4. అప్పుడుశ్రీ, కాంతుఁడుదా।
నవనీనం, రక్షణకై।
గొప్పగదే, వకియొక్క।
గర్భమునం, దుదయించెఁగ ॥ శ్రీ

5. మానులబా, ధూపరమ
మానుగరే, పల్లకున
కాతకృష్ణ. వసుదేవుం
డాతనిబా, గానిపోయె ॥ శ్రీ

6. కంసుపదా, నసుకులను
కరుణయొకిం, తయు లేక
హింసకుల, ద్రగబంపె
హేయుమ్రవే, పల్లకును ॥ శ్రీ

7. కాలముతీ, రినయృత్తి
కంసునిమి, త్రులవెల్ల
లీలనవా, యాసమున
బాలకుపై, యునుజంపె ॥ శ్రీ

8. హరిహయుఁడు, కోపముచే।
గురియింప, న్వర్షమును।
హరిగోవ, ర్ధనమెత్తి।
కరుణతోఁగో, వులగాచెను। ॥ శ్రీ

9. రాసక్రీ, డలదేలెను।
రహిఁగోపీ, సంఘములతో।
భాసురుఁడౌ, హలధరుతో।
బాగుగరా, మానుజుఁడు ॥ శ్రీ

10. అరుదెంచె, నక్రూరుం।
డరసితోఁవి, రిచుపుగుసు।
పరగగనే, గిరిమధురా।
పట్టణము, న్నలకౌలుల్ । శ్రీ

11. కుబ్జముదా, కృపచేత।
గూనునుపో, నటుచేసి।
యబ్జపిలో, చనుదవుడా।
యంగనతో, సుఖియుంచెర ॥ శ్రీ

12. కంసుని, క్రిందికిద్రోచి।
గంభీరం, బుగవాని।
ధ్వంసముచే, సెనులోక।
హింసకనిర, హరియంతెర ॥ శ్రీ

13. సకలమహా, విద్యలను।
సాందీపా, ఖ్యుడునేర్పు।
అకలుషుడై, మృతసుతునిర।
దెమ్మనదా, దెచ్చిచ్చెర ॥ శ్రీ

14. వైదర్భి, నందనుడా।
వరియించె నని తెలిసి।
[illegible]గ్యకుల్, జూడగను।
జవయుతుడై, గైకొనియె ॥ శ్రీ

15. నలినాక్షుం, డుత్సుకుడై
నాగ్నజితిన్ మోదముతో।
నలవృషస, త్రికగర్వ।
మణగించి, పెండ్లాడెన్ ॥

16. సత్రాజి, త్పుత్రికొరకై।
సరసుడు భ, ల్లూకముతో।
చిత్రముగా పోరుచునా।
జాంబవతి, గైకొనియె ॥ శ్రీ

11. సత్యాగ్రహా, ర్థంజేతన్।
సరసిరుహా, క్షుణాదెచ్చెన్।
అత్యాధికం, బగు। బీతి।
సవనికిదా, సుంతసువృన్ ॥ శ్రీ

18. నిర్మలవహా, వీధులతో।
సేస్నవశ్రీ, పతియాంతన్।
నిర్మించెన్, ద్వారకనా।
నిరుపమశో, ద్యాదుజలనిన్ ॥ శ్రీ

19. బాణునితో, తగబోరి।
బాహువులన్, పడద్రుంచి।
ప్రాణసముర్, దెచ్చెనుదా।
ప్రద్యుమ్నా, త్మజాసుమతో ॥ శ్రీ

20. ఘనుఁడకుచే, లుఁడరాగా।
కమలదళా, క్షుఁడుప్రీతిఁ।
ధనికునిగా, జేసెనుత।
ద్దారిద్ర్యం, బడఁగంటఁ ॥ శ్రీ

21. పదియార్వే, లతివలతోఁ।
బరితోషం, బొదవంగా।
సదయుండై, కూడినవా।
సౌఖ్యమువా, రలకిచ్చెఁ ॥ శ్రీ

22. కుంతీనం, దనులందా।
కూర్మి విర, క్షించెనుగా।
సంతసముం, దగహారిఁ।
స్వశరీరం, బునుబోలెఁ ॥ శ్రీ

23. గీతోప, న్యాసముచే
గడతేర్చి, నర్జునిని।
ఖ్యాతిగను, త్రరగర్వం।
బాతరుణం, బునగాచే ॥ (శ్రీ

24. కర్మముచా, లనియుద్ధ।
కౌంతేయా, సులజింపి।
ధర్మజురా, జుగచేసె।
ధరహాస్త్రి, పురసుందరు ॥ (శ్రీ

25. శావవ్యా, జముచేత।
స్వజనంబు, జంపించె।
గోపాలుర, దునుదమ్ముల।
గోపించు, వటుచేసి ॥ (శ్రీ

26. శతవత్స, రములుండి।
శ్రీమహిళా, నాథునిలన్।
సతతభ_క్తి, వత్సలుడై।
నిజధామము, బొసగెనిగా । శ్రీ

27. ఇట్టి శ్రీ, భాగవతము।
బలమతియుండు చదువారల్।
గట్టిడియా, నరకమునన్।
గష్టము లొందరు గాదె । శ్రీ

ఇట్లు,
శ్రీభారద్వాజకుల తిలక భాష్యకార కవి
విరచితంబగు శ్రీభాగవత నక్షత్ర
మాలిక సమాప్తము.



అడ్రస్.

కే. భాష్యకారాచార్యులు.

ప్రెసిడెంట్,

సంగీతసాహిత్య,

నెల్లూరు.

10608